31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 28 సెప్టెంబర్ 2025 | పేజీలు : 8

### కొండా లక్ష్మణ్ బాపూజీ

## ఆశయాల సాధనకు కృషి చేయాలి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 27 :** కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకోసం కృషి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు.శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బి.సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుదు, హైదరాబాద్ సంస్థాన ప్రజలకోసం నిజాం ను ఎదిరించిన యోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు, సామాజిక న్యాయం కోసం కృషి చేసిన తెలంగాణ బాపూజీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

2లో

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం

◆టీఈజేఏపీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 27 :** ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల, గెజిటెడ్ అధికారుల సమస్యలన్నీ పరిష్కారామవుతాయని టీ.జీ.ఈ. జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని నీటి పారుదల శాఖ కార్యాలయ సమావేశ మందిరం లో టీజీఈజెఏసీ జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జెఏసీ భాగస్వామ్య సంఘాల జిల్లా బాద్యులు జె ఏ సీ కార్యవర్గం పాల్గొనగా నిర్వహించిన సమావేశానికి టీ.జీ.ఈ.జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొద్ది రోజుల ముందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సూచనల మేరకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉద్యోగుల, ఉపాధ్యాయుల,పెన్షనర్ల సమస్యలయిన ఈ. హెచ్.యస్ అమలు, పెండింగ్ డి.ఏ.లు, పి.ఆర్.సి, సి.పి.ఎస్.రద్దు, పెండింగ్ బిల్లుల చెల్లింపుల మరియు వివిధ శాఖల సమస్యలపై చర్చలు జరిపామన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీం అమలుకు వెంటనే విధి విధానాలు రూపొందించాలని, సి.పి.ఎస్.రద్దుకు ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పొందు పరిచిన విధంగా వెంటనే కమిటీ వేయాలని, పెండింగ్ బిల్లుల మంజూరుకొరకు ప్రతినెల 700కోట్ల రూపాయలు విడుదల చేయాలనీ, తాము చర్చించిన ఇతర సమస్యలపై సానుకూలంగా స్పందించారని, రెండు నెలలలో మరొక డిఏ విడుదల అవుతుందని, ఇప్పటివరకు రూపాయలు 2000 కోట్లు పెండింగ్ బిల్లులు మంజూరు. చేయటం జరిగిందన్నారు. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటు ఉత్తర్వులు ఇచ్చారని,317 జీ ఓ బాధిత ఉద్యోగుల వెసులుబాటు కోసం డెప్యూటేషన్ సౌకర్యం కల్పించటం జరిగిందని, ఆర్థిక వెసులుబాటును బట్టి ఒక్కొక్కటి గా సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. టీ.జి.ఉద్యోగ సంఘాల జేఏసీ ఎల్లప్పుడూ ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో అగ్రగామిగా చేయడానికి అహర్నిశలు కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఈజేఏసీ జిల్లా డిప్యూటీ కన్వీనర్లు అమరేందర్ రెడ్డి, మామిడి రమేష్, కో చైర్మన్ లు ఎం డి. వకీల్, తుంగూరి సురేష్, హరిఅశోక్ కుమార్, ఎల్లా గంగరాజం, శ్యామ్, సంతోష్ రెడ్డి, భూమేశ్వర్, అరుణ, రవీందర్, ప్రకాష్ రావు, జిల్లా నాయకులు విజేందర్,గంగనర్సయ్య,అశోక్ రాజు,అతికేం శ్రీనివాస్,మహమూద్,సాహెద్ బాబు,రవీందర్, హన్మంత రెడ్డి,విశ్వనాథం,సత్యం,రఘుపతి, అంజయ్య, శ్రీనివాస్ స్వామి,రాజేందర్, రాములు, రాజేశం, సుగుణాకర్,మమత, శైలజ, రాజశ్రీ, విజయలక్ష్మి, మధుకర్, ప్రమోద్, సునీత్, వెంకటపవన్, హకీమ్, సాయికృష్ణ, నారాయణ, రాజేందర్, హసీరుద్దీన్, ఆనంద్, రాజకుమార్, సురేందర్ నాయక్, భాస్కర్, శ్రీకాంత్, శంకర్, మల్లయ్య, జనార్దన్, నగేష్, బేగ్,లక్ష్మీనారాయణ, సృజన, శంకరమ్మ, వివిధ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

### జెడ్.పి.టి.సి, ఎం.పి.పి

## స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు

◆రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కొనసాగిన ప్రక్రియ




**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 27 :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి, ఎం పి.పి స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో రిజర్వేషన్ లు ఖరారు చేశారు.కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్సు హాల్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జెడ్పీ సీ.ఈ.ఓ శ్రీనివాస్ తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు.జిల్లాలోని 15 జెడ్.పి.టి.సి, ఎం పి.పి స్థానాల కోసం ఎస్.సి, ఎస్.టి, బి.సి, మహిళ, జనరల్ రిజర్వేషన్లను వీడియో రికార్డింగ్ మధ్య, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా రిజర్వేషన్లు ఖరారు చేశారు.ఖరారైన రిజర్వేషన్ల వివరాలను ప్రభుత్వానికి, ఎన్నికల కమిషన్ కు కలెక్టర్ నివేదించనున్నారు.

## వికసిత్ భారత్‌లో యువత పాత్ర కీలకం

◆కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్




**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 27 :** వికసిత్ భారత్‌లో యువత పాత్ర కీలకమని,యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. శనివారం రోజున కరీంనగర్ లోని మహాశక్తి ఆలయంలో వరంగల్ జిల్లా వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమ గోడ ప్రతిని కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూవికసిత భారత్ ని నిర్మించేందుకు యువత అంతా ఒక్కతాటిపైకి వచ్చి, దేశ భవిష్యత్తు గురించి ఆలోచిస్తే త్వరతగతిని దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. యువత స్వామి వివేకానందని ఆదర్శంగా తీసుకోని క్రమశిక్షణ, విలువలు, దేశభక్తి, సామాజిక స్ఫూర్తితో ముందుకి సాగాలన్నారు., ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో 2047 వరకు భారత దేశాన్నీ విశ్వ గురువుగా,వికసిత భారత్‌గా చేయడమే లక్ష్యంగా ముందుకు కొనసాగుతున్నారని తెలిపారు.ప్రస్తుతం వికసిత్ భరత్ యంగ్ లీడర్స్ క్విజ్‌లో యువత అందరు పాల్గొనాలని,క్విజ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికీ ప్రధాన మంత్రిని కలిసే అవకాశంతో పాటు జాతీయ యువజన ఉత్సవాలలో పాల్గొనే అవకాశం కూడా ఉందని తెలిపారు.వాగ్దేవి కళాశాలలో త్వరలో నిర్వహించే వికసిత్ భరత్ సదస్సుకు వస్తానని బండి సంజయ్ కుమార్ ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు. అలాగే వికసిత్ భారత్ కార్యకమాన్ని ముందుకు తీసుకెళ్తున్న కళాశాల జాతీయ సేవ పథక కార్యక్రమ అధికారి ప్రొఫెసర్ మొహమ్మద్ ఆజమ్ ని వాగ్దేవి కళాశాల విద్యార్థుల ను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుంజేటి శివ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగ,ఉపాధి కల్పించడమే లక్ష్యం

◆అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలి

◆రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 27 :** యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఐటిఐని ఆధునిక సాంకేతిక పరికరాలతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా మార్చగా శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కలసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ భాగస్వామ్యంతో రూ. 6.70 కోట్లతో ఏడిసిని ఏర్పాటు చేశామని, విద్యార్థులకు ఆధునిక యంత్ర పరికరాలతో శిక్షణను అందుబాటులోకి తెచ్చామన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థులకు చేరువ చేయడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఏటిసిలను ఏర్పాటు చేసి యువతకు గ్లోబల్ స్థాయి నైపుణ్యాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఐటిఐ ప్రిన్సిపల్ రవీందర్, తహసీల్దార్ వరందన్, నాయకులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 27 :** జగిత్యాల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దాదాపు 350 మహిళలు హాజరై ఆటపాటలతో బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ మండలి జగిత్యాల అధ్యక్షులు ఆయిల్నేని సాగర్ రావు,ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణు గోపాల్ రావు,ఉపాధ్యక్షులు సురిగినేని కమలాకర్ రావు,కోశాధికారి వెన్నమనేని కృష్ణ రావు ,సంఘటిత కార్యదర్శులు అయిల్నేని రవీందర్ రావు ,ఇమ్మానేని ప్రశాంత్ రావు, కార్యవర్గ సభ్యులు మేన్నేని సురేందర్ రావు ,తాండ్ర అనిల్ రావు,యాచమనేని అజయ్ రావు, మెన్నేని ప్రవీణ్ రావు, కళకుంట్ల రాంప్రసాద్,పునుగోటి సురేందర్ రావు,మహిళా కమిటీ సభ్యులు బోయిన్పల్లి హరిప్రియ,అయిల్నేని శ్రీల,ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి మాదాడి సతీష్ రావు,కార్యవర్గ సభ్యులు ఎం శ్రీనివాసరావు,నర్సింగరావు, రవీందర్ రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న జువ్వాడి కృష్ణారావు




**చురకలు ప్రతినిధి కోరుట్ల సెప్టెంబర్,27 :** నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంతోపాటు మండలంలోని చిన్న మెట్టుపల్లిలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు కోరుట్ల పట్టణంలోని భీముని దుబ్బ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఇదే మండలంలోని చిన్న మెట్టుపల్లి లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజమ్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి ఆర్మూర్ గంగాధర్ సద్గురు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా హరిత

**-ఎం. హరిత, ఐఏఎస్**

**-తెలంగాణ కేడర్ (2013 బ్యాచ్)**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 27 :** ఎం. హరిత, తెలంగాణ కేడర్‌కు చెందిన 2013 బ్యాచ్ ఐఏఎస్ అధికారి, అనేక పదవులను నిర్వహించారు. వీటిలో ప్రత్యేక కార్యదర్శి, విద్యాశాఖగా మరియు ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్గా (సెప్టెంబర్ 27, 2025 నుండి) నియమితులయ్యారు. ఆమె గతంలో జాయింట్ సెక్రటరీ, విద్యాశాఖగా,అలాగే సహకార శాఖ డైరెక్టర్ మరియు రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్గా (FAC, జనవరి 2024) పనిచేశారు. అంతకుముందు 2022లో డిప్యూటీ సెక్రటరీ, విద్యాశాఖగా, అలాగే కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, వరంగల్ (రూరల్)లిగా బాధ్యతలు నిర్వహించారు.

**ఎం. హరిత, ఐఏఎస్ – గత మరియు తాజా పదవులు:**

కలెక్టర్, రాజన్న-సిరిసిల్ల: (సెప్టెంబర్ 27, 2025 నుండి)

ప్రత్యేక కార్యదర్శి, విద్యాశాఖ: (ఇంతకుముందు)

జాయింట్ సెక్రటరీ, విద్యాశాఖ: (ఇంతకుముందు)

డైరెక్టర్, సహకార శాఖ మరియు రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్: (FAC, జనవరి 2024)

డిప్యూటీ సెక్రటరీ, విద్యాశాఖ: (2022లో)

కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, వరంగల్ (రూరల్): (2022లో)

# విద్యా వ్యవస్థలో నూతన ఒరవడికి శ్రీకారం

**-ఏటీసీ నైపుణ్య కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలి**

**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**-మండేపల్లిలో ఆధునాతన సాంకేతిక కేంద్రం**

**-ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న విప్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 27 :**

విద్యా వ్యవస్థలో నూతన ఒరవడికి ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రూ. 2,324 కోట్లు పైగా ఖర్చు చేసి ప్రజా ప్రభుత్వం 65 ఐటీఐ సెంటర్ లను ఆధునాతన సాంకేతిక కేంద్రాలుగా(ఏటీసీ) అప్ గ్రేడ్ చేస్తుండగా, వాటిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ విధానంలో శనివారం ప్రారంభించగా,తంగళ్లపల్లి మండలం మండేపల్లిలోని ఐటిఐ కేంద్రం ప్రాంగణంలో ఆరు కోర్సులతో ఏర్పాటు చేసిన ఆధునాతన సాంకేతికకేంద్రం(ఏటీసీ) ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఏటీసీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పరికరాలు,యంత్రాలు,వాటి పనితీరును పరిశీలించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తుందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు చేస్తూ అన్ని వర్గాలకు ప్రజాప్రభుత్వం అండగా నిలబడు తుందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ బాధ్యతలు చూస్తూ నూతన ఒరవడికి శ్రీకారం చుడుతు న్నారని వివరించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత, విద్యార్థులకు ఉపాధి కల్పించడం లక్ష్యంగా కంపెనీ అవసరాలు తీర్చడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నదని తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 65 ఏటీసీ కేంద్రాలు ఈరోజు ప్రారంభించారని వివరించారు. రుద్రంగిలో రూ. 43 కోట్లతో ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఏటీసీ ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. ఏటీసీల్లో నైపుణ్య శిక్షణ పొందిన యువతకు కనీసం 20 వేల రూపాయల ప్రారంభ వేత్తనంతో ఉపాధి లభించేలా అనేక కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు విద్యార్థులకు అందించేందుకు టాటా సంస్థ సహకారంతో వివిధ కోర్సులు ఏటీసీలో విద్యార్థులకు నేర్పిస్తున్నామని వివరించారు. జిల్లాలోని ఏటీసీలో 172 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఇంజనీరింగ్, ఎంబిఏ వంటి కోర్సులనే కాకుండా మంచి ఉపాధి అవకాశాలు సత్వరం లభించే ఏటీసీ కోర్సుల వైపు కూడా ప్రోత్సాహించాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చే దిశగా యువత బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ స్వరూపా రెడ్డి, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా ఉపాధి కల్పన అధికారి రాఘవేందర్, ప్రిన్సిపాల్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట ఎంపీటీసీ 1 జనరల్ మహిళా, 2 బీసీ జనరల్‌కు కేటాయింపు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 27 :** ఎల్లారెడ్డిపేట ఎంపీటీసీ స్థానాలకు శనివారం ఎట్టకేలకు రిజర్వేషన్లు ఖరార్ అయ్యాయి. సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి వివిధ పార్టీల నాయకుల సమక్షంలో అధికారులు అధికారికంగా ప్రకటించారు. 1. రాచర్ల బొప్పాపూర్ – బీసీ జనరల్ 2. ఎల్లారెడ్డిపేట 1 – జనరల్ మహిళ,3. ఎల్లారెడ్డిపేట–11 బీసీ జనరల్,4. గొల్లపల్లి– బీసీ జనరల్,5. తిమ్మాపూర్ – బీసీ మహిళ 6. రాజన్నపేట – జనరల్ ,7. దుమాల – ఎస్సీ మహిళ,8. వెంకటాపూర్ – ఎస్సీ జనరల్,9. పదిర – బీసీ మహిళా,10. బండలింగంపల్లి – జనరల్,11. నారాయణపుర్– ఎస్సీ జనరల్, 12. కోరుట్ల పేట సింగారం– బీసీ మహిళ ,13. అల్మాస్ పూర్ – ఎస్టీ జనరల్ కు కేటాయించారు.

## పరిసరాలు పచ్చదనంగా ఉండాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 27 :** సెంటినరీ కాలనీ పరిధిలోని నాలుగు నూతన బస్ స్టాండ్ వద్ద, జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా పర్యావరణ ప్రేమికుడు గౌడ సత్తన్న ఆధ్వర్యంలో చెట్లను నాటడం జరిగింది. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27న జరుపుకునే జాతీయ పర్యాటక దినోత్సవం దేశంలోని సాంస్కృతిక వారసత్వం, ప్రకృతి అందాలను ప్రపంచానికి పరిచయం చేసే రోజు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తూ పచ్చదనం పెంపొందించాలనే ఉద్దేశంతో చెట్ల నాటక కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానికులు లయన్స్ క్లబ్ సభ్యులు,యువత మరియు కాలనీ నివాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ పర్యాటకం అభివృద్ధి చెందాలంటే మన పరిసరాలు పరిశుభ్రంగా, పచ్చగా ఉండాలి. పర్యాటకులు మన ఊరిని సందర్శించినప్పుడు స్వచ్ఛమైన వాతావరణం, పచ్చని పరిసరాలు కనిపించాలి. ఒక్క చెట్టు నాటడం వలన సమాజానికి నీడ, ఆక్సిజన్, శుద్ధ వాతావరణం లభిస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ చెట్లను నాటి, సంరక్షణలో భాగస్వాములు కావాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ దంపతులు, సమ్మయ్య, జంగ తిరుపతి, జంగా రాజయ్య,రవీందర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 40 గంటల మధ్యవర్తిత్వ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 27 :** న్యాయవాదులకు మధ్యవర్తిత్వం ద్వారా వివాదాల పరిష్కారం చేసే పద్ధతులపై అవగాహన కల్పించబడింది. కుటుంబ, ఆస్తి ఇతర వ్యక్తిగత వివాదాలను సఖ్యతా పూర్వకంగా పరిష్కారం చేయుటకు మధ్యవర్తిత్వం ఎంత ముఖ్యమో ఈ శిక్షణ కార్యక్రమంలో వివరించడం జరిగింది. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాదులు నేడు గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు పి. నీరజ గారిని మరియు కార్యదర్శి రాధిక జైస్వాల్ గారిని మర్యాదపూర్వకంగా కలుసుకుని శిక్షణ కార్యక్రమంపై తమ అనుభవాలను పంచుకున్నారు. గౌరవ జిల్లా జడ్జి గారు శిక్షణ పూర్తి అయిన వారిని అభినందిస్తూ, మధ్యవర్తిత్వం ద్వారా సమాజంలో సఖ్యతా వాతావరణాన్ని నెలకొల్పడంలో వారు కీలక పాత్ర పోషించాలని సూచించారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు కృషి చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆయన సేవలను స్మరిస్తూ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ పురస్కారాలను ప్రతిభావంతులైన చేనేత కళాకారులను ప్రోత్సహించేదుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి. రాజా గౌడ్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్, జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్, ఏవో హకీమ్,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బతుకమ్మకు పల్లె పాటల లోటు...?

- డీజే పాటల దూకుడు లేక పోతే బతుకమ్మ అడని మహిళలు
- అదునిక యుగం లో కళతప్పుతున్న బతుకమ్మ
- ఎక్కడ చూసినా డీజే పాటలు,ప్లాస్టిక్ పూలవినియెగం
- సంప్రదాయాన్నితుంగలో తొక్కుతున్న ఆధునికత



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (27) :** తెలంగాణ స్త్రీల ఆత్మ గౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ తొమ్మిది రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి, తామర వంటి సహజ పూలతో బతుకమ్మను అలంకరించి, చుట్టూ గుండ్రంగా నిలబడి మహిళలు పాటలు పాడుతూ..నృత్యాలు చేస్తూ ఆనందం పంచుకునే పండుగ ఇది.కానీ కాలక్రమేణా బతుకమ్మ పద్ధతిలో గణనీయమైన మార్పులు చోటుచేసు కుంటున్నాయి. ఒకప్పుడుబతుకమ్మ ప్రత్యేకంగా కోసంతంగేడు,సునుగు, గునుగు, బంతివంటి పూలను సేకరించి జాగ్రత్తగాపేర్చేవారు.కానీ ప్రస్తుతం రెడీమేడ్ పూలు,ప్లాస్టిక్ అలంకరణలు వినియోగం పెరిగింది.ఆర్టిఫీషియల్ బతుకమ్మలకు రేటు కట్టి ఆన్లైన్ లో విక్రయిస్తున్నారు.సౌలభ్యం కోసం అయినా, దీని వలన పండుగలోసహజ సౌందర్యం తగ్గిపోతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గతంలో బతుకమ్మ పాటలే పండుగకుప్రాణం పోసేవి. ఆ పాటలు పౌరాణిక గాథలు,సామాజిక సమస్యలు, సాంస్కృతిక విలువలను ప్రతిబింభించేవి.అయితే ఇప్పుడు ఆ స్థానంలో సినిమా పాటలు, డీజే సౌండ్లు బలంగా వినిపిస్తున్నాయి.ఉత్సాహం పెరిగినా,ఆత్మీయత మాత్రం తగ్గిపోతోందని పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు కుటుంబాలకే పరిమితమైన బతుకమ్మ, ఇప్పుడు కాలనీలు, పాఠశాలలు, కార్యాలయాలు, పెద్ద ఎత్తునసామాజిక వేదికల వరకు విస్తరించింది.రాష్ట్రపండుగగా ప్రభుత్వం ప్రకటించడం,అధికారుల ఆధ్వర్యంలో బహిరంగంగా నిర్వహించడం వల్లపండుగకు మరింత ప్రాధాన్యం లభిస్తోంది.ప్రవాస తెలంగాణ వాసులు కూడా బతుకమ్మను ఘనంగా జరుపుకుంటున్నారు.లండన్, అమెరికా, ఆస్ట్రేలియా,దుబాయ్ వంటి దేశాల్లో బతుకమ్మ పండుగను సమూహంగా నిర్వహించడం ద్వారాతెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేస్తున్నారు.కాలానుగుణంగా పండుగ రూపురేఖలు మారినా, భక్తి, ఆత్మీయత నిలవాలి. ఆధునికతనుస్వీకరిస్తూనే సంప్రదాయాన్ని కాపాడుకోవడం ఈరోజుల్లో పెద్ద సవాలుగా మారింది. పెద్దలు చెబుతున్నట్టే పాటల లోతైన అర్థం, సహజ పూల అందంతిరిగి తీసుకురావాలి. అప్పుడే బతుకమ్మ తన అసలు మెరవగలదు.

# కాత్యాయిని దేవిగా శారదామాత

**రామ కిష్టయ్య సంగన భట్ల**

ధర్మపురి క్షేత్రస్థ శ్రీరామ లింగేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న శరన్నవ రాత్రి ఉత్సవ వేడుకలలో భాగంగా శనివారం శ్రీశారదా మాత "కాత్యాయని మాత రూపధారి దారిణియై అవతరించి పూజలు అందుకున్నది.దుర్గామాత షష్టమ స్వరూపం కాత్యాయని మాతగా ప్రసిద్ధి గాంచింది. కతుడనే మహర్షి పుత్రుని పేరు కాత్యుడు.కాత్య మహర్షి గోత్రజుడే విశ్వ విఖ్యాతుడైన కాత్యాయన మహర్షి.ఈ మహర్షి పరాంబను ఉపాసిస్తూ అనేక సంవత్సరాలు కఠోర తపస్సు ఆచరించి,పరమేశ్వరి తన సదనంలో పుత్రిగా ఆవిర్భవించాలని అభిలషించాడు.ఆయన కోరిక నెర వేరింది.మహిషాసురుని అత్యాచారాలతో తల్లిడిల్లిన భూభారాన్ని, దూరం, చేయాలని త్రిమూర్తులు తమ తమ తేజోంశాలను అర్పించి, మహిశాసుర వినాశనార్థం ఓ దేవిని ప్రభవింప చేశారు. సర్వ ప్రథమంగా కాత్యాయన మహర్షి ఆ దేవిని ఆరాధించడం వల్ల 'కాత్యాయని'గా నామాంకిత అయింది. కాత్యాయనీ దేవి ఫలదాయిని. శ్రీకృష్ణ



భగవానుని భర్తగా పొందడానికి వ్రజ గోపికలు యమునా తీరంలో ఈ దేవినే ఆరాదించారు. వ్రజ మండలంలో అధిష్ఠాత్రీదేవి రూపంలో ప్రతిష్ఠితయై భవ్య దివ్యంగా ఉంటుందీ దేవి. స్వర్ణసమ వర్ణంతో, చతుర్భుజాలతో ఉంటుంది.ఈమె దక్షిణ హస్తం పైన ఉన్నది.అభయ హస్త ముద్రలోనూ క్రింది చేయి వరముద్రలో,ఎడమ చేయిలో ఖడ్గం,క్రింది హస్తంలో పద్మమూ రాజిల్లుతుంటాయి.

**ఆరవ దిన ప్రత్యేకత**

నవరాత్రులలో ఆరవ దినానికి ప్రత్యేకత ఉంది. ఆరవ దినాన సాధకుని మనస్సు, యోగా సాధనలో అత్యంత మహత్వ పూర్ణమైన ఆజ్ఞాచక్రంలో లయమై ఉండి,సాధకుడు తన సర్వ స్వాన్ని కాత్యాయనీ దేవి చరణ కమలా లలో అర్పిస్తాడు.తద్వారా ఆత్మ సమ ర్పణ చేసే సాధకునికి ఆ తల్లి దివ్య దర్శనం సహజంగా లభిస్తుంది.తత్ఫలి తంగా అత్యంత సులువుగా ధర్మార్థ కామ మోక్షాలనే చతుర్విధ పురుషార్థ ఫలలు ప్రాప్తిస్తాయి.రోగ,శోక, సంతాప, భయాదులన్నీ నాశనమై పోతాయి. దేవిని ఉపాసించే వారంతా దేవి సన్నిధి లో ఉంటూ పరమ పదాధికారులు అవుతారు.

**స్కంద మాతృమూర్తికి ప్రత్యేక పూజలు**

శని వారం శారదా దేవి మంది రాన వేద పండితులు,ఋత్వికులచే మహా సంకల్పము,పృద్వీ,కలశ, గణపతి పూజ,స్వస్తిః పుణ్యాహ వాచనము, ఋత్విక్ వరణం,అఖండ దీప స్థాపన, నవగ్రహ,వాస్తు,క్షేత్ర పాలక,యోగిని, అంకురారోపణ,మాతృక,సర్వతోభద్ర మండల పూజలతో ప్రధాన కలశ స్థాపనలు జరిగినవి.ఇందులో భాగంగా సప్తశతీ పారాయణము,అమ్మ వారికి 'చతుషష్టిపూజ,శ్రీ చక్రమునకు కుంకు మార్చన, హారతి, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణలు జరిగినవి. కన్యకా సువాసిని పూజలు జరిగినవి. ఈ రోజు అమ్మ వారు కాత్యాయని రూపంలో ఆకుపచ్చ రంగు వస్త్ర ధారణలో దర్శనం ఇచ్చారు.దేవస్థానం ఇఓ శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో, జక్కు రవీందర్ నేతృత్వం లోని ధర్మ కర్తలు, వేదపారాయణ దారులు బొజ్జ రమేష్ శర్మ, సిహెచ్. ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ, ఉపప్రధాన అర్చకులు నేరళ్ళ శ్రీనివాసాచార్యులు, అర్చకులు ద్యావళ్ళ విశ్వనాథ శర్మ, శ్రీ బొజ్జ సంపత్ కుమార్, బొజ్జ రాజగోపాల్ శర్మ,ఋత్వికులు నంబి అరుణ్ కుమార్, పాలెపు సందీప్ శర్మ, నారాయణ శర్మ, భరత్ శర్మ,అల్వాల కిష్టయ్యశర్మ, తాడూరి బలరాంశర్మపాలెపు చంద్ర మౌళి శర్మ,ద్యావళ్ళ సాయి, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.అలాగే శ్రీనర్మదేశ్వర మందిరంలో ప్రతిష్ఠిత దుర్గామాతకు వేదవిదులు మధు శంకర్ శర్మ ఆధ్వర్యంలో, చండీ పారాయణం, చతుషష్టి పూజలు నిర్వహించగా, అశేష భక్తజనం పాల్గొన్నారు. దుర్గ గాయత్రి దేవాలయం, తిమ్మాపూర్ లో ప్రతిష్ఠిత దుర్గాదేవికి ప్రత్యేక పూజలు గావించారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (27) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని పకీర్ కొండాపూర్ గ్రామంలో శనివారం కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఇబ్రహీంపట్నం మండల పద్మశాలి ప్రచార కమిటీ కార్యదర్శి సింగని మారుతి అధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటాన్ని ఎర్పాటు చేసి పుల మాలాలు వేసి నివాళులర్పించారు. అనతరం మిఠాయిల పంపిణీ జరిగింది. లక్ష్మణ్ బాపుజీ రాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణ వాది, నిబద్ధత కలిగిన రాజకీయ వేత గా,స్వాతంత్ర సమరయోధులన్నారు.ఈ కార్యక్రమంలో చిట్యాల సాయి కృష్ణ, ఎల్ల పోచయ్య ,తోక లక్ష్మీ, నర్సయ్య, శ్రీనివాస్, స్వామి, భూమయ్య, గుంటి సాయిలు, కొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి బోనాలు సమర్పణ



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 27 :** మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామాల్లో దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఈ మేరకు స్నేహ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నా ఈ దుర్గదేవి ఉత్సవాలలో భాగంగా 5వ రోజు బోనాల పండుగ కార్యక్రమాన్ని కమిటి సభ్యులు జరుపగా డప్పుచప్పుల మధ్య సాయంత్రం భక్తులు పెద్దఎత్తున ఉపవాసాలతో బోనాలను తీసి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపి మొక్కులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో స్నేహ యూత్ కమిటి సభ్యులు,భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలి



**చురకలు విలేకరి,జగిత్యాల, సెప్టెంబర్ 27 :** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల విధుల నుంచి వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను మినహాయించాలని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయినిపెల్లి ఆనందరావు, యాళ్ల అమర్నాథ్ రెడ్డి శనివారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులను అంగవైకల్యం కలిగి ఉన్నటువంటి ఉపాధ్యాయులకు, గర్భిణీ మహిళా ఉపాధ్యాయులకు, చంటి పిల్లలు ఉన్న మహిళా ఉపాధ్యాయులకు, ఆరు నెలల్లో ఉద్యోగ విరమణ పొందుతున్నటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుండి మినాయింపు ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ ను వారు కోరారు.

## మీడియాషన్ కేంద్రాల ఏర్పాటు శుభపరిణామం



**చురుకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,సెప్టెంబర్ 27 :** ప్రజలకు సత్వర న్యాయం జరగాల్సిన సమయంలో మీడియాషన్ కేంద్రాల ఏర్పాటు శుభపరిణామం అని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు అన్నారు. ఇటీవల మెట్ పల్లి కోర్టు నుండి మీడియాషన్ శిక్షణ పూర్తిచేసుకున్న న్యాయవాదులు ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, తునికి వేణు గోపాల్, పసునూరి శ్రీనివాస్ లను ఈ సందర్భంగా ఆయన సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కక్షిదారుల మధ్య రాజీ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావడం అభినందనీయం అన్నారు.మధ్యవర్తిత్వ కేంద్రాలతో కక్షిదారులకు ఉపయోగం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు మార్క వంశీకృష్ణ, ఉడుత ప్రశాంత్ మహర్షి, మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కిషన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వాకిడి సత్యం రెడ్డి, ఫిషర్ మెన్ కమిటీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ రుత్త నారాయణ, మాజీ పట్టణ అధ్యక్షులు కుత్బుద్దీన్, మాజీ ఎంపిటీసి సింగరపు అశోక్, ఫిషర్ మెన్ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ కల్లెడ గంగాధర్ లు ఉన్నారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**-ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం**
**-టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు**




**చురుకలు ప్రతినిధి,మెట్ పల్లి , సెప్టెంబర్ 27 :** పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు అన్నారు ఈ మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి కి సంబంధించిన 3 లక్షల 25వేల గల చెక్కులను శనివారం వారి నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు.ప్రజాభి వృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నదని ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం సహాయనిధి ద్వారా అందజేయడం జరుగుతుందని అని అన్నారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సేల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా,టీపీసీసీ ఫిషర్మెన్స్ ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,మాజీ ఉప సర్పంచ్ సల్ల సునీల్,TPCC సోషల్ మీడియా కన్వీనర్ కట్ట మనోజ్,మాజీ ఎంపిటిసి సిగారపు అశోక్,కల్లెడ గంగాధర్,సమీర్ సర్కార్,నల్లపు పోతూరాజు శ్రీకాంత్ సీఎం సహాయనిధి లబ్ధిదారులు ,కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# శరన్నవరాత్రి దీపోత్సవం

**-అమ్మవారికి కుంకుమ అభిషేకం**
**-లలితా త్రిపుర సుందరి దేవికి గాజుల అలంకరణ**
**-ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**







**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (27) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా 24వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బజరంగ్దళ్ సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో శనివారం భక్తులకు అమ్మవారు లలితత్రిపురసుందరి దేవిగా దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా భవాని దీక్ష పరులు,భక్తులు అమ్మవారికి వివిధ రకాల గాజుల అలంకరణ చేసి అర్చకుల సహకారంతో పంచామృత అభిషేకాలు,అష్టోత్తరాలు తదితర పూజా కార్యక్రమాలను అర్చకులు కప్పగంటి మహేష్ శర్మ నిర్వహించారు. పంచహరతులు,నక్షత్ర హారతులను భక్తులు స్వీకరించారు.మండపంలో మహిళలు,భవాని దిక్ష స్వాములు అమ్మవారికీ కుంకుమ అభిషేకం నిర్వహించారు,అమ్మవారి మండపంలో దిపోత్సవం జరిగింది.భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్య క్రమంలో బజరంగ్ ధళ్ సేన అధ్యక్షుడు సున్నం రాజేష్,ఉపాధ్యక్షుడు పుప్పాల మహేష్,కోశాధికారి మగ్గిడి రవి, సలహాదారు రెడ్డవేన అజయ్ కుమార్,కార్యనిర్వాహకుడు చాట్ల నిలయ్,సోషల్ మీడియా ఇంచార్జి గోల్లపెల్లి రాజవిక్రంత భవాని దీక్ష స్వాములు,భక్తులు, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (27) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలకేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శనివారం బతుకమ్మ సంబరాలు ఘణంగ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక అకృతులలో పులతో బతుకమ్మ లను సిద్ధం చేసుకోని అట పాట లతో బతుకమ్మ అడి సమిపం లోని కాలువలో నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక అరోగ్య కేంద్ర డాక్టర్ హరిష్, ఎఎన్ ఎం లు,ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వధ్యేయం

**-సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీలో**
**-టిపిసిసి డెలిగెట్ సుజిత్ రావు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (27) :** ప్రజా సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ముఖ్య మంత్రి సహాయనిధి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నదని జగిత్యాల జిల్లా కోరుట్ల నియెజికవర్గ నాయకులు, టిపిసిసి డెలిగెట్ సుజిత్ రావు అన్నారు. ఈసందర్భంగా శనివారం ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలో ముఖ్య మంత్రి సహయనిధి చెక్కులను స్ధానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈసందర్భంగా సుజిత్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం చిత్తశు ద్ధితో ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తుందని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం సహాయనిధితో ప్రజలకు ఆర్థికంగా సహాయం అందించి ఆదుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి రుపాయలు 4 లక్షల 16వేల చెక్కులు 10 మందికి లబ్ధిదా రులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,కిసాన్ కాంగ్రెస్ సేల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి రుత్త నారాయణ,సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి అందే మారుతి, మెట్ పల్లి మైనారిటీ మాజీ పట్టణ అధ్యక్షులు కుతుబుద్దీన్ పాషా, కోరుట్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కొడిమ్యాల దీపక్ రాజ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్లూరి సాగర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైండ్ల శ్రీకాంత్, దాసరి మోహన్, మాజీ ఉప సర్పంచ్ సల్ల సునీల్, మాజీ సర్పంచ్ బుడత సుదర్శన్, యూత్, కాంగ్రెస్ సోషల్ కో కోఆర్డినేటర్ కనక దినేష్ , నాయకులు మేడి రంజిత్ ,నెమూరి సురేష్, పిట్టల వెంకటేష్,కనుక జగన్,సమీర్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య సిబ్బందికి వన మహోత్సవ సిబ్బందికి అఫ్రాన్లు హ్యాండ్ గ్లౌజులు పంపిణీ



**చురుకలు ప్రతినిధి,మెట్ పల్లి , సెప్టెంబర్ 27 :** స్వచ్ఛోత్సవ్ స్వచ్ఛత హీసేవ 2025 సఫాయిమిత్ర సురక్ష శివార్ కార్యక్రమంలో భాగంగా మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ పారిశుధ్య సిబ్బందికి వన మహోత్సవ సిబ్బందికి అఫ్రాన్లు హ్యాండ్ గ్లౌజులు పంపిణీ చేశారు కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ సిబ్బందికి డ్రెస్ కోడ్ లో భాగంగా అఫ్రాన్లు మరియు చెత్త ఎత్తేటప్పుడు పారిశుధ్య సిబ్బందికి ఇబ్బంది కలగకుండా హ్యాండ్ గ్లౌజులు ఇవ్వడం జరిగిందని తెలిపినారు ఈ కార్యక్రమంలో డి ఈ నాగేశ్వరరావు సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వీరుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



**చురకలు ప్రతినిధి,మెట్పల్లి ,సెప్టెంబర్ 27 :** స్వతంత్ర సమరయోధులు తెలంగాణ పోరాట వీరుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ శాస్త్రి చౌరస్తా వద్ద ఉన్న ఆయన విగ్రహానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకల్లో పాల్గొన్నారు మరియు పద్మశాలి పట్టణ అధ్యక్షులు ధ్యావన పెల్లి రాజారాం పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు జరిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ వార్డుల పద్మశాలి కుల సంఘాల అధ్యక్ష కార్యవర్గం మరియు పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులు & హెల్త్ కార్డుల వెంటనే ప్రభుత్వం జారీ చెయ్యాలి

**-రఘు బిజెపి సీనియర్**



మెట్పల్లి,సెప్టెంబర్ 27 : జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులు & హెల్త్ కార్డుల వెంటనే ప్రభుత్వం జారీ చేయాలని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్న జర్నలిస్టు అక్రిడేషన్ ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది.ఎలక్షన్ ముందు జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం కాంగ్రెస్ జర్నలిస్ట్ లకు ఎన్నో హామీలు ఇచ్చింది కనీసం ఒక్క హామీ కూడనెరవేర్చలేదుజర్నలిస్టులకు వెంటనే కొత్త అక్కడేషన్ కార్డు ఇవ్వాలి జర్నలిస్టుల హెల్త్ కార్డులు రాష్ట్రవ్యాప్తంగా పలు సమస్యలతో ఉన్నవి ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలి ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చే ఒకే ఒక్క అవకాశం అక్రిడేషన్ మాత్రమే అది కూడా ఇవ్వకపోవడం దురదృష్టకరం జర్నలిస్టుల కుటుంబాలకు అందరికీ బస్సు పాస్ లు స్టేట్ పాస్ ఇవ్వాలి వెంటనే హెల్త్ కార్డులు జారీ చేసి హెల్త్ కార్డులో ఉన్న సమస్యలు అన్నీ తీర్చాలి ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శిలు సుంకేటి విజయ్ కుడుకల రఘు బీజేవైఎం నాయకులు గోపనవేని రమేష్ యాదవ్ చెక్కల శ్రీకాంత్ కోసగంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ

## -మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు



**చురకలు విలేకరి, రాయికల్, సెప్టెంబర్ 27 :** తెలంగాణ ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు.స్వాతంత్ర్య సమరయోధుడు, తొలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు,మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి సందర్భంగా శనివారం రాయికల్ పట్టణంలో పద్మశాలి సేవా, యువజన, పోపా సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమంలో,తెలంగాణ సాధన కోసం ఉద్యమంలో ఆయన పోరాట పటిమను గుర్తు చేసుకొని కొనియాడారు.మూడు తరాలకు వారధిగా అలు పెరుగని పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రజానీకానికి చిరస్మరణీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం, ఉపాధ్యక్షులు దాసరి గంగాధర్ , ప్రధాన కార్యదర్శి కడకుంట నరేష్, కోశాధికారి ఆడెపు నర్సయ్య, యువజన సంఘం అధ్యక్షులు సామల సతీష్, ప్రధాన కార్యదర్శి ఆడేపురాజీవ్, ఉపాధ్యక్షులు సింగని సతీష్, కార్యదర్శి అనుమల్ల చంద్రతేజ, పోపా సంఘం అధ్యక్షులు దాసరి రామస్వామి, ఉపాధ్యక్షులు మాచర్ల స్వప్న,కోశాధికారి దాసరి కృష్ణ హరి, అష్టమవాడ పెద్దలు గూడూరు పొట్టయ్య,శ్రీరాముల వెంకటస్వామి, సామల్ల సత్యనారాయణ,జిల్లా సంఘం కోశాధికారి తుమ్మ రాజేశం,మాజీ అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం, గాజెంగి అశోక్,మ్యాకల కాంతారావు, బొమ్మకంటి రాంగోపాల్, హనుమాన్ దేవాలయ చైర్మన్ దాసరి గంగాధర్, మచ్చ శేఖర్,గుట్ట సత్యనారాయణ,శ్రీపతి లక్ష్మీనారాయణ,దేవనపల్లి సురేందర్, అష్టమ వాడ పెద్దలు,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గంగపుత్ర సంఘ సభ్యుల ప్రత్యేక సమావేశం

## -ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి,సెప్టెంబర్ 27 :** పట్టణ గంగపుత్ర సంఘ భవనంలో శనివారం సంఘ సభ్యులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేయగా సంఘ సభ్యులు సంఘానికి నిధులు కావాలని కోరగా సానుకూలంగా స్పందించిన జువ్వాడి నర్సింగరావు తప్పకుండా నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు గంగపుత్ర సంఘ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్‌పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు గంగపుత్ర సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న జువ్వడి సోదరులు



**చురకలు ప్రతినిధి కోరుట్ల సెప్టెంబర్,27 :** నిజాం వ్యతిరేక పోరాట యోధుడు తెలంగాణ తొలి దశ మలిదశ పోరాటము లో ఉధృత పోరాటం చేసిన ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావులు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత అనిల్ అన్నం మధు ఆడెపు ఎంబేరి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్‌కు మరమ్మతులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 27 :** రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్కు మరమ్మతులు ప్రారంభించారు . రాష్ట్ర ఐటి శాఖ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంజూరు చేయించినటు వంటి అంగన్వాడీ సెంటర్స్.. బిల్డింగ్స్, రోడ్స్,కల్వర్ట్స్,స్కూల్ బిల్డింగ్.. రిపేర్స్,తదితర అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎల్లె రామ్మూర్తి,తీగల సమ్మయ్య, వేగోలపు శ్రీనివాస్,ఎరుకల బాపురావు వేగోలపు అంజయ్య పొన్నం తిరుపతి వేగోలపు రాయమల్లు సట్ల రాజు కుమార్ తీగల సదయ్య వేగోలపు సంతోష్ నాడెం శ్రీనివాస్ వేగోలపురవి వేగోలపు అశోక్ , భద్రయ్య ,బాద్రపు శ్రీనివాస్ యాసం మహేష్,యాసం శ్రావణ్, సంకే సదానందం,తొట్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్ ఫలితాల్లో ఎంపీడీవోగా ఉద్యోగం సాధించిన శ్రీలేఖ



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,సెప్టెంబర్ 27 :** మెట్పల్లి పట్టణానికి చెందిన బాజోజి సురేష్ అన్నయ్య, బాజోజి శ్రీనివాస్-వినోదల పుత్రిక శ్రీలేక ప్రశాంత్ కి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాల్లో ఎంపీడీవోగా ఉద్యోగం సాదించిన సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంగం సభ్యులు హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు సాధించలేనిది ఏదీ లేదు అనటానికి శ్రీలేక నిదర్శనం అన్నారు.శ్రీలేక మోదట పంచాయతీ కార్యదర్శి గా ఉద్యోగం లబించిన ఉన్నత విద్య పట్ల మక్కువ తో మల్లీ చదివి గ్రూప్ 4 జూనియర్ అసిస్టెంట్(ఇరిగేషన్ డిపార్ట్మెంట్) ఉద్యోగం సాధించారు అయిన తన యొక్క సాదన ఆపకుండా శ్రీలేఖ ప్రస్తుతం గ్రూప్ 1 ఫలితాల్లో యం పి డి ఓ గా ఉద్యోగం సాదించారు నేటి యువత కు శ్రీలేక ఒక ఆదర్శం కావాలని కోరుకుంటున్నాము అని అన్నారు. శ్రీలేఖ మెట్పల్లి పట్టణంలోని నిఖిల్ భారత్ కాన్వెంట్ స్కూల్లో నర్సరీ నుంచి పదవ తరగతి వరకు చదువుకున్నారని స్కూల్ యాజమాన్యం శ్రీలేఖను అభినందించారు.

# ఆర్టీసీ కోరుట్ల డిపోలో బతుకమ్మ సంబరాలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 27 :** కోరుట్ల ఆర్టీసీ బస్టాండ్‌లో డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను మహిళా ఉద్యోగులు ఆటపాటలతో, నృత్యాలతో ఘనంగా జరుపుకున్నారు.మహిళా ఉద్యోగులు మాట్లాడుతూ ఉద్యోగస్తులుగా మా బాధ్యతలను నిర్వర్తించుకుంటూనే, సంప్రదాయ పండుగలను ప్రతిబింబించే విధంగా బతుకమ్మ సంబరాలను జరుపుకోవడం మాకు గర్వకారణం. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు బతుకమ్మ పండుగ ఎంతో ప్రాధాన్యం కలిగి ఉంది. ప్రతి ఒక్కరి ఇంటి ఆవరణలో అమ్మవారికి పూజలు చేసి ఆశీర్వాదాలు పొందినట్లే, మేము కూడా సహెూద్యోగులతో,మహిళా ప్రయాణికుల తో కలిసి ఘనంగా ఈ పండగను జరుపుకుంటున్నాం.అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని కోరుకుంటున్నాం అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మహిళలందరూ కలిసి పసుపు, కుంకుమలతో అమ్మవారిని పూజించి సంప్రదాయ వైభవంతో వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, సూపర్వైజర్లు, సెక్యూరిటీ సిబ్బంది మరియు అధిక సంఖ్యలో ప్రయాణికులు పాల్గొని వేడుకలను ఆనందించారు.

## వరద నీరు రాకుండా

# చర్యలు తీసుకోండి : సేఫ్టీ జిఎం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 27 :** వరద నీరు ఉపరితల గని లోనికి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేట్ సేఫ్టీ జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ అన్నారు.శనివారం రామగుండం-3 ఏరియా లోని ఓసిపి2 ఉపరితల గనిని సందర్శించి, భారీ వర్షాలకు గని లోనికి వచ్చిన వరద నీటిని పరిశీలించారు. వారు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉపరితల గనిలోనికి నీరు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించుకోవాలని సంబంధిత అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.వారితోపాటు ప్రాజెక్ట్ ఆఫీసర్ సిహెచ్.వెంకటరమణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భాను ప్రసాద్, మేనేజర్ కె.వి.రామారావు, అధికారులు కోల శ్రీనివాస్, పులి మహేందర్ తదితరులు ఉన్నారు.

# మద్యం షాపుల నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,సెప్టెంబర్ 27 :** జగిత్యాల జిల్లాలో మద్యం షాపుల నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి ఎ.సత్యనారాయణ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో 71 మద్యం షాపులకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశామని, 71 షాపులకు సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 18 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. దరఖాస్తు చేసుకునే వారు 3 పాస్పోర్టు సైజు ఫోటో, ఆధార్ కార్డు, పాన్కార్డు, సామాజిక వర్గానికి కేటాయించిన షాపులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. దరఖాస్తు రుసుము రూ.3లక్షల డిడిని జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి జగిత్యాల పేరు మీద చాలన్ తీయాలని సూచించారు. దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను జగిత్యాల ధరూర్ లోని జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి కార్యాలయంలో కార్యాలయ పని వేళలో సమర్పించాలన్నారు. అక్టోబర్ 23న విరూపాక్షి గార్డెన్లో ఉదయం 11గంటలకు డ్రా తీస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు జగిత్యాల, ధర్మపురి, మెట్పల్లి ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లను,జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్‌ను సంప్రదించవచ్చన్నారు.

# శ్రీ కాత్యాయనీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

**-నవరాత్రుల్లో అనేక రూపాలలో దర్శనమిస్తున్న అమ్మవారు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 27 :** శరన్నవరాత్రి ఉత్సవములు దేవి ఆలయాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా శనివారం శ్రీ కాత్యాయనీ దేవి అలంకరణలో అమ్మవారు పూజలు అందుకున్నారు. నవ దుర్గలలో 6వ రోజు అవతారం శ్రీ కాత్యాయని దేవి మాత.కోశ అనే ఒక ఋషి పార్వతీదేవి తనకి కూతురుగా జన్మించాలంటూ ఘోర తపస్సు చేయగా ఆ రుషి కూతురుగా కాత్యాయని దేవి జన్మించింది.అందువలననే ఈ దేవి మాతకు కాత్యాయని అనే పేరు వచ్చింది.ఈ అవతారంలో దర్శనం ఇచ్చే ఆలయం కర్ణాటక రాష్ట్రంలో ఉంది. కమాన్పూర్ మండలంలోని పలు దుర్గాదేవి మండపాల్లో అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చారు.

**నవరాత్రి ఉత్సవం యొక్క విశిష్టత :** శారదారాధ్యా శరదృతువులో ఆరాధింపబడే తల్లి శరదృతువులో ప్రకృతిలో వచ్చే మార్పులు కొన్ని రోగాలకు కారణమవుతాయి.కొన్ని బాధలు కూడా కలిగిస్తాయి.కొన్ని వైపరీత్యాలు కూడా కనిపిస్తూ ఉంటాయి.అది ప్రకృతిలో వచ్చే పరిణామం.వాటిని యమ దంష్ట్రికలు అంటారు.వాటి బాధ రాకుండా ప్రకృతిని,ప్రకృతిలోని జీవులనూ కాపాడడానికై ప్రకృతికి కూడా నియామకురాలైన పరాశక్తిని ఆరాధిస్తారు. ప్రకృతి క్షేమానికై, ప్రజా క్షేమానికై ఋషులు ఏర్పరచిన ఒక చక్కని పద్ధతి.శరన్నవరాత్రులలో అమ్మవారి ఆరాధన ఒక్కొక్కరూ ఒక్కొక్క పద్ధతిలో ఆరాధిస్తుంటారు. కొందరు యజ్ఞాల రూపంలో హోమాలు చేస్తారు. కొంతమంది స్తోత్ర పారాయణలు చేస్తారు. కొంతమంది జపం చేస్తారు. కొంతమంది కలశం వంటివి స్థాపన చేసి తొమ్మిదిరోజులూ రెండుపూటలా పూజ చేస్తారు. వీటికి రకరకాల విధానాలున్నాయి.వారి వారి శక్త్యనుసారం పూజిస్తుంటారు. కొందరు శ్రీవిద్యారూపంగా శ్రీచక్రం, కొంతమంది చండీదేవతను, దుర్గాదేవిని ఆరాధన చేస్తుంటారు. ఏదైనా ఒకే దేవిని వారి వారి పద్ధతులలో కొలుస్తారు.అయితే ఒకే తల్లి అనేక రూపాలతో ఉన్నది అనే భావం తెలియడం కోసమే నవరాత్రులలో కొన్ని ఆలయాలలో ఒక్కొక్క రోజు ఒక్కొక్క అలంకారంలో అలంకరించి పూజిస్తుంటారు.

# కాంగ్రెస్ పార్టీతో మాత్రమే 42% బీసీ రిజర్వేషన్లు సాధ్యమైంది

**-రిజర్వేషన్ల ప్రక్రియలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఎనలేనిది**

**-రాజ్యాధికారంలో సగభాగం ఇక బీసీలే**

**-గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగానే చట్టసభల్లో బీసీల వెనుకబాటుతనం**

**-పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 27 :** రాష్ట్రంలోని స్థానిక సంస్థలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నేడు ఇందిరా చౌక్ వద్ద జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ మరియు నగర కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకుంటూ పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు గారు, కాంగ్రెస్ నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రాజేందర్ ఇతర ముఖ్య నేతలు హాజరైనారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ గారు ఇచ్చిన మాట మేరకు దేశ చరిత్రలో మొట్టమొదటిసారి తెలంగాణ రాష్ట్రంలో కులగణను చేపట్టి మేమేంతో మాకు అంత అనే నినాదంతో బీసీలకు తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం జీవో నెంబర్ 3 విడుదల చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, సామాజిక రాజకీయ వేదికలో బీసీలు వెనుకబాటు నేపథ్యంలో వారి సంక్షేమం సాధికారత అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు స్వాగతించి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, రానున్న స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అండగా నిలవాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్, నగర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు, కాంగ్రెస్ నాయకులు నాగుల సతీష్, నూనె గోపాల్ రెడ్డి, పోతుగంటి శ్రీనివాస్,మాదాసు శ్రీనివాస్ ఆకుల నరసయ్య, మూల రవీందర్ రెడ్డి, పొన్నం శ్రీనివాస్, పడిశెట్టి భూమయ్య, రామిడి తిరుపతిరెడ్డి, కుంభాల రాజకుమార్, విన్నం రజిత రెడ్డి, స్వప్న, యాగండ్ల అనిల్, ఆనంద్, కోల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జి.ఎం కార్యాలయ ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 27 :** బతుకమ్మ సంబురాలను పురస్కరించుకొని శనివారం నాడు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జి.ఎం.కార్యాలయ ఆవరణలో నిర్వహించిన బతుకమ్మ ఆట-పాట కార్యక్రమంలో వివిధ విభాగాల మహిళా అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, పూలను దేవతలుగా పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ ఆడబిడ్డలందరూ ఎంతో ఉత్సాహంతో జరుపుకునే పండుగ అన్నారు. తొమ్మిది రోజుల పాటు జరుపుకొనే ఈ పండుగ గొప్పతనాన్ని రాబోయే తరాలకు కూడా తెలియజేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా విచ్చేసిన ఆర్.జి-3 ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీమతి అలివేణి సుధాకరరావు, శ్రీమతి వెంకటలక్ష్మి నాగేశ్వరరావు బతుకమ్మ ఆట-పాటలో పాల్గొని మహిళా ఉద్యోగుల్లో ఉత్సాహం నింపారు. సద్దుల



బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 29న సాయంత్రం 06:00 గంటలకు స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.కార్యక్రమంలో ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు పి.రాజేశం, ఆర్. రాజేశ్వరి, శ్యామల తో పాటు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# రిటైల్ బిసినెస్ మేనేజ్‌మెంట్‌పై విద్యార్థులకు ఇంటర్న్‌షిప్




**చురకలు విలేఖరి,వెల్గటూర్,సెప్టెంబర్ 27 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లె ఆదర్శ పాఠశాల, కళాశాల ఒకేషనల్ ఇంటర్ ద్వితీయ సవంత్సరం విద్యార్థులకు వృత్తి విద్య లో భాగంగా రిటైల్ బిసినెస్ మేనేజ్ మెంట్ పై ఇంటర్న్‌షిప్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్ తెలిపారు. తెలంగాణ సమగ్రశిక్ష ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు 10 రోజుల పాటు ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వెల్గటూర్ లోని మొబైల్ షాపుల్లో కొనుగోళ్లు,అమ్మకాలు, కస్టమర్లతో మాట్లాడేవిధానం,జి ఎస్టీ తదితర బిజినెస్ విదివిదా నాలపై శిక్షణ ఇవ్వడం జరిగింద ని, ఈ శిక్షణ ద్వారా భవిష్యత్తు లో విద్యార్థులు స్వయం ఉపాధి పొందే అవకాశలున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొబైల్ షాప్ యజమానులు నరేష్, ప్రశాంత్ వృత్తివిద్యా అధ్యాపకులు రవీందర్ పాల్గొన్నారు.

# దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 27 :** జగిత్యాల పట్టణంలోని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ దేవాలయంలో నిర్వహిస్తున్న శ్రీ గాయత్రి దుర్గాదేవి నవరాత్రోత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారిని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ లు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహకులు మంత్రి అడ్డూరికి అమ్మవారి చిత్రపటాన్ని,తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆడువాల లక్ష్మణ్,అల్లె గంగాసాగర్, వీరబత్తిని శ్రీనివాస్, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లలితాదేవి అలంకరణలో అమ్మవారి దర్శనం



**చురకలు విలేకరి,గొల్లపల్లి, సెప్టెంబర్ 27 :** గొల్లపల్లి మండలంలోని భీమ్రాజు పల్లి అభయాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్నటువంటి శరన్నవరాత్రి ఉత్సవాలలో ఆరో రోజు శ్రీ లలిత దేవి మాత అలంకలో అమ్మవారి దర్శనం ఇచ్చారు.ఆకుపచ్చ రంగు చీరలో అమ్మవారిని అలంకరించగా అమ్మవారికి ఇష్టమైన దద్దోజనం, రవ్వ కేసరి, పొంగలి.సాయంత్రం వడలు, నేతి గారెలు నైవేద్యం సమర్పించారు. బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్యచార్యులు కరకముల చేతుల మీదుగా భవాని దీక్ష స్వాములతో లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం,పంచాక్షరి మంత్ర హవనం సాయంత్రం మాతలచే సామూహిక కుంకుమార్చన పూజలు, అనంతరం బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.అమ్మవారికి మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు కన్నుల పండగ జరిగాయి.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, శ్రీ దుర్గా భవాని,సేవా సమితి వ్యవస్థాపకులు బొమ్మన కుమార్, దీక్ష స్వాములు, నిర్వాహకులు సింగారం మహేష్,కంది స్వామి,పొట్ల తిరుపతి, శ్రావణ్, మహేష్, రూపేష్, సందీప్, ఆకాష్, పవన్, పెద్దయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ

చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 27 : జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం లయన్స్ క్లబ్ ఆఫ్ రాజారాంపల్లి జిల్లా 320 జి ప్రాంతం-%ఎ×% జోన్ 1, 2025-26 లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సార్ గార్డెన్లో శనివారం నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లయన్ జిల్లా గవర్నర్ సింహరాజు కోదండరాములు మాట్లాడుతూ ఎండపల్లి గ్రామంలో జన్మించిన తాను జన్మభూమి ప్రాంతానికి చెందిన పేదలకు నిత్యావసర సరుకులు అందజేయడం పూర్వజన్మ సుకృతంగా బావిస్తున్నానని పేర్కొన్నారు. ప్రతి మనిషి తనువుచాలించడంసహజమనికానివారిజ



ఞాపకాలుచిరస్థాయిగా సమాజంలో గుర్తుండి పోవాలంటే సేవాకార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందనిస్పష్టం చేశారు. దీనికిగానుప్రతి ఒక్కరూసమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సేవచేయ డంలో ఉన్న గొప్పతనం చేస్తేకాని తెలియదని కోదండరాములు స్పష్టం చేశారు. ఎండపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 50మంది నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 6 వెయిల రూపాయల విలువగల 3 లక్షల విలువ చేసే నిత్యవసర సరుకులను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు,క్యాబినెట్ సెక్రటరీ, ట్రెజరర్లు వాసుదేవ రెడ్డి, గాలిపల్లి వెంకట్, మైక్రోలు సాంబ ఎల్లారెడ్డి, క్రిష్ణ కిశోర్, పెనుగుర్తి రమేష్ జివిల్టి,కామిని శ్రీనివాస్ రీజియన్ ఛైర్మన్,మునీందర్ రెడ్డిజోన్‌చైర్మన్,కొక్కిరాల సత్యనారాయణ రావు రాజారాంపల్లి క్లబ్ అధ్యక్షుడు, దుంపేటి తిరుపతి సెక్రెటరీ, జాతీయ అవార్డు గ్రహీత, బోర్డు డైరెక్టర్ వెన్నెల అంజనా రెడ్డి, ఎలేటి చంద్రారెడ్డి ఛైర్మన్, ఉపాధ్యక్షులు టీవీ రమణారెడ్డి, గడ్డం నంది రెడ్డి, సింహరాజు క్రాంతి,ఎలేటి అనిల్ రెడ్డి,ఎండపల్లి మండలంలోని పలుగ్రామాల లబ్దిదారులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభం యువతకు ఒక గొప్ప అవకాశం

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 27 : అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభోత్సవం విద్యార్థులకు శుభసూచకమని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. శనివారంపెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐ.టి.ఐ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతకు మెరుగైన విద్యావ్యవస్థను అందించేందుకు ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌ను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ముందుగా అడ్వాన్స్



టెక్నాలజీ సెంటర్ లో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే విజయ రమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..విద్యార్థులకు మెరుగైన విద్యావ్యవస్థను అందిం చేందుకు సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక దృష్టి పెడుతున్నారని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభోత్సవం అనేది యువతకు గొప్ప అవకాశం అని పేద విద్యార్థులు ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యాభ్యాసం పొంది గొప్ప స్థాయిలో ఉన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ సర్కార్ హయంలో విద్యకు ప్రాధాన్యత ఇస్తూ పేదల అక్షరాస్యతను మెరుగుపరిచే విధంగా అడుగులు పడుతున్నాయని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రిన్సిపల్, వెంకట్ రెడ్డి గ్రంథాలయ చైర్మన్,అంతటి అన్నయ్య గౌడ్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, ఈర్ల స్వరూప,మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌లో బతుకమ్మ సంబరాలు

**-ఘనంగా నిర్వహించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**

చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 27 : తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం, సాంప్రదాయ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలను కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలు నందు అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు కమిషనరేట్‌కు చెందిన మహిళా సిబ్బంది, అధికారులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌లు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. కమిషనరేట్‌కు చెందిన మహిళా ఉద్యోగులు తమ తమ బతుకమ్మలను తీసుకువచ్చి, సాంప్రదాయ బతుకమ్మ పాటలతో,



పూల అందాలతో ఉత్సాహంగా ఆడిపాడారు. అస్త్ర కన్వెన్షన్ హాలు బతుకమ్మలతో కళకళలాడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల గౌరవం, సాంప్రదాయం, సమైక్యతకు ప్రతీక. మహిళలు ఉద్యోగాల్లోనూ, కుటుంబాల్లోనూ సమానంగా వెలుగొందుతున్నారు. ఇలాంటి పండుగలు మహిళా శక్తిని ప్రపంచానికి చాటుతాయి" అని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, "బతుకమ్మ లాంటి పండగలు, ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఉద్యోగుల్లో ఐక్యతను పెంపొందిస్తాయి. సమాజానికి కూడా ఇవి ఒక స్ఫూర్తి" అని అన్నారు. ఉద్యోగులు కేవలం సేవలకే పరిమితం కాకుండా, సాంస్కృతిక విలువలను కాపాడుతూ పండుగను ఘనంగా జరపడం వారిలో మరింత ఉత్సాహాన్ని పెంపొందిస్తుందన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి కిరీటమణి అని, ఈ పండుగలో ఉద్యోగులు, మహిళలు, సభ్యులు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందదాయకం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనరేట్ కి చెందిన మహిళా పోలీసు సిబ్బంది మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్,ఎంపీటీసీ రిజర్వేషన్లు ఖరారు




**-చిగురుమామిడి ఎంపీపీ పీఠం బిసిలకే**

**-మహిళలకు దక్కిన జెడ్పిటిసి రిజర్వేషన్**

చురకలు విలేఖరి చిగురుమామిడి సెప్టెంబర్ 27 : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చిగురుమామిడి ఎంపీపీ, జెడ్పిటిసి, మండలంలోని 17గ్రామాల సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ప్రభుత్వం శనివారం విడుదల చేసింది. ఈ రిజర్వేషన్ల ప్రకటనతో గ్రామాల్లో నిలబడే అభ్యర్థులు కొందరికి అను కూలంగా రాగా,మరికొందరికి నిరాశను చేకూర్చింది. ఎంపీపీ స్థానాన్ని రిజర్వేషన్ లో బీసీలకు దక్కగా,జడ్పిటిసి స్థానంలో మహిళలకు అవకాశం వచ్చింది. చిగురుమామిడి మండలంలో మొత్తం 17గ్రామాల్లో నాలుగు ఎస్సీ రిజర్వేషన్లు, ఏడు బీసీ రిజర్వేషన్లు,ఆరు నాన్ రిజర్వ్‌డ్‌గా నిర్ణయించారు. వీటిలో పలు గ్రామాల్లో మహిళలకు అవకాశం దక్కింది. ఎస్సీ రిజర్వేషన్ గ్రామాలు ఉల్లంపల్లి (ఎస్సి జనరల్), బొమ్మనపల్లి (ఎస్సి మహిళ),ముదిమాణిక్యం (ఎస్సిజనరల్), ముల్కనూర్ (ఎస్సి మహిళ). బీసీ రిజర్వేషన్ గ్రామాలు రేకొండ (బిసి జనరల్), సీతారాంపూర్ (బిసి మహిళ), చిగురుమామిడి (బిసి మహిళ),ఇందుర్తి (బిసి జనరల్), లంబాడి పల్లె (బిసి జనరల్), నవాబుపేట (బిసి మహిళ), పీచుపల్లి (బిసి జనరల్). నాన్ రిజర్వ్‌డ్ గ్రామాలు గాగిరెడ్డిపల్లె (మహిళ),గునుకుల పల్లె (జనరల్), కొండాపూర్ (జనరల్), ఓగులాపూర్ (మహిళ), రామంచ (జనరల్), సుందరగిరి (మహిళ)గా రిజర్వేషన్లను కేటాయించారు. 12 ఎంపిటిసి స్థానాల్లో ముదిమాణిక్యం (ఎస్సీ మహిళ),చిగురుమామిడి(ఎస్సీ జనరల్),ఇందుర్తి1 (బీసీ జనరల్), నవాబుపేట(బీసీ జనరల్), బొమ్మన పల్లి(బీసీ మహిళ),రేకొండ2 (బీసీ మహిళ),ఇందుర్తి2 (బిసి జనరల్), ముల్కనూర్ (జనరల్),రేకొండ1 (జనరల్),సుందరగిరి(మహిళ), సీతారాంపూర్ (మహిళ), కొండాపూర్ (జనరల్) ప్రకటించారు. అయితే రిజర్వేషన్ల ప్రకటనతో గ్రామాల్లో రాజకీయ చర్చలు ఊపందుకున్నాయి. ఆశావహ అభ్యర్థులు తమ లెక్కలు వేసుకుంటూ ఎన్నికల సమరానికి సిద్ధమవుతున్నారు.

## 42శాతం రిజర్వేషన్లు

# కల్పించడం పట్ల హర్షం

**-కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకుడు గోటికార్ కిషన్ జి**

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 27 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తూ జీవో నెంబర్ 9 ద్వారా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకుడు గోటికార్ కిషన్ జీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయుటకు శాస్త్రీయంగా కులగనన చేసి చట్టసభల్లో బిల్లు పాసు చేసి గవర్నర్కు పంపి గవర్నర్ ఆమోదం కోసం ఎదురుచూసి ఢిల్లీలో ధర్నా చేసిన ప్రయోజనం దక్కలేదన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం సెప్టెంబర్ నెలలో స్థానిక ఎన్నికలు నిర్వహించడం కొరకు గడువు నియమించడంతో ప్రభుత్వం న్యాయ నిపుణులతో సంప్రదించి 42 శాతం రిజర్వేషన్ కల్పించిందన్నారు.



42 శాతం రిజర్వేషన్ తో ఎంపీపీ, జెడ్పిటిసి స్థానాలకు సీట్లను కూడా కూడా ఖరారు చేసిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బీసీలకు ఎక్కువ శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు లకు దక్కుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ల కల సహకారం అవుతున్నందున బీసీలంతా సంతోషం వ్యక్తపరుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కి, రాహుల్ గాంధీకి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపవలసిందిగా గోటికార్ కిషన్ జీ విజ్ఞప్తి చేశారు.